## నల్లగొండ వాసికి జాతీయ ఆధ్యాత్మిక సేవా పురస్కారం

అవార్డు అందుకుంటున్న కొండోజు కృష్ణమాచారి

రామగిరి, ఆగస్టు 26: నల్లగొండకు చెందిన రిటైర్డ్ పంచాయతీరాజ్ అధికారి, ప్రముఖ అధ్యాత్మికవేత్త కొండోజు కృష్ణమాచారికి తెలుగు సంస్కృతీ, సాహితీ సేవా ట్రస్ట్ వారు జాతీయ ఆధ్యాత్మిక సేవా పురస్కారాన్ని అందించారు. ట్రస్ట్ వారితో పాటు తెలంగాణ సంస్కృతీ, సాహితీ బుక్ ఆఫ్ రికార్డు ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సాలో తెలుగు సంస్కృతీ, సాహితీ జాతీయ పురస్కారాల ప్రధానోత్సవాన్ని ఈ నెల 25న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా ఆయా రంగాల్లో 95 మందికి పురస్కారాలు అందించగా.. తెలంగాణ నుంచి కొండోజు కృష్ణమాచారికి పురస్కారాన్ని సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మాచవరం గౌరీశంకర్ అందించారు. కృష్ణమాచారికి అవార్డు రావడంపై విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, పెందోట సోము, ప్రతినిధులు తరుణోజు భీష్మాచారి, శ్రీపాద కృష్ణామాచారి, బొడ్డుపల్లి రామకృష్ణ, దాసోజు బ్రహ్మాచారి హర్షం వ్యక్తం చేశారు.

## సాగర్ వెనుక జలాల వద్ద లిఫ్ట్ ఏర్పాటుకు కృషి

● ఎమ్మెల్యే బాలూనాయక్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(నేరేడుగొమ్ము), ఆగస్టు 26 : నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్‌తో నేరేడుగొమ్ము మండలంలోని కాచరాజుపల్లి గ్రామ సమీపంలోని గాజుబేడం వద్ద లిఫ్టు ఏర్పాటుకు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. జోగ్ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి సుద్దబాయి, బుగ్గతండా సమీపంలోని వేంకటేశ్వర బర్మాస్వామి, తుల్సి సాద్ దేవాలయంలో పూజారి వాంకుణావత్ బిక్కునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కాచరాజుపల్లి, సుద్దబాయి, బిల్డింగ్‌తండా, ఊరపాయతండాలకు చెందిన రైతులకు సాగు నీరు అందించేందుకు గాజుబెడ వద్ద లిఫ్టు ఏర్పాటుకు ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లిఫ్ట్ మంజూరుకు కృషి చేస్తానన్నారు. అనంతరం చందంపేట మండలంలోని గువ్వలగుట్ట గ్రామంలో మహాలక్ష్మమ్మ జాతరలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బావోజీ బిక్కునాయక్, యాదాద్రి దేవాలయ స్తపతి జటావత్ మోతీలాల్‌నాయక్, మాజీ ఎంపీపీ గోవిందు యాదవ్, మాజీ సర్పంచ్ పాపానాయక్, ముక్కామల వెంకటయ్యగౌడ్, నాయకులు లోకసాని కృష్ణ, హరికృష్ణ, శ్రీనివాస్‌నాయక్, ధావూర్యానాయక్, రమేశ్‌నాయక్, హన్మానాయక్ పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ నకిరేకల్ కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడు ఆనంద్‌బాబు

ప్రధాన కార్యదర్శి సుధాకర్

నకిరేకల్, ఆగస్టు 26 : పీఆర్‌టీయూ మండల కార్యవర్గాన్ని సోమవారం పట్టణంలోని సంఘం ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలిగా కడారి అనిత, అధ్యక్షుడిగా వంటల ఆనంద్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా చిక్కుల సుధాకర్, అసోసియేట్ అధ్యక్షుడిగా వట్టె సైదులు, ఉపాధ్యక్షులుగా నాగం అనిల్‌రెడ్డి, కోనేటి వెంకటయ్య, కదిరె శ్రీరాములు, మహిళా ఉపాధ్యక్షులుగా మూడుదుడ్ల పద్మ, ఉప్పు నవత, కార్యదర్శులుగా నిమ్మశెట్టి భిక్షమయ్య, పొడిచేటి శంకర్, వేముల శ్రీను, మహిళా కార్యదర్శులుగా సురకంటి సునీత, పూసోజు కవిత ఎన్నికయ్యారు. కడారి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ఎన్నికల అధికారులు గుడిపెల్లి కుశలవరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడిగా రమేశ్

రమేశ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, ఆగస్టు 26 : కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గద్దపాటి రమేశ్‌ను నియమించినట్లు సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రమేశ్‌కు నియామకపత్రాన్ని అందించినట్లు పేర్కొన్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

దివ్యాంగుల సమితి అధ్యక్షుడు నాగయ్య

మిర్యాలగూడ(వేములపల్లి), ఆగస్టు 26: దివ్యాంగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర దివ్యాంగుల సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పుట్టల నాగయ్య అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామని, పింఛన్లను పెంచుతామని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వాటిని అమలు చేయకుండా దివ్యాంగులను మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వేలకు పెంచాలని, వారి సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.


**ది నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. నల్లగొండ**

**స్థిరాస్థి (వ్యవసాయ భూములు) బహిరంగ వేలము ప్రకటన**

తెలంగాణ సహకార సంఘముల రూల్-52ఇ ప్రకారము

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! ది.నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., నల్లగొండ బ్రాంచి దేవరకొండ మండలము నుండి దీర్ఘకాలిక ఋణమును పొంది అట్టి ఋణమును చెల్లించనందున బకాయిదారుడు కావడం జరిగినది. అట్టి ఋణమును చెల్లించని కిస్తులు రాబట్టుకొనుటకు ఈ క్రింది బాకీదారులకు సంబంధించిన బ్యాంకునకు తాకట్టు పెట్టబడిన స్థిరాస్తి (భూమి) బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. వేలము చేయబడు భూముల వివరములు, తేది మరియు ప్రదేశము ఈ క్రింద తెలుపబడినది. వేలములో నియమ నిబంధనలకు కట్టుబడి వేలములో పాల్గొనవచ్చును.

| క్ర.సం | బకాయిదారుని పేరు మరియు తండ్రి పేరు | సర్వే నెంబర్ | విస్తీర్ణం ఎ॥గు॥ | భూమి ఉన్న మండలం గ్రామము | వేలము తేది/ సమయం | వేలము చేయు ప్రదేశం |
|---|---|---|---|---|---|---|
| 1 | కంకటి యాదయ్య, తండ్రి: అంజయ్య, గ్రా॥ కర్నాటిపల్లి, మం॥దేవరకొండ, జి॥నల్లగొండ. EP No.423/2023. | 450/B/2 | 2.06 | ముదిగొండ రెవెన్యూ మం॥ దేవరకొండ, జి॥నల్లగొండ | తేది:29-08-2024 మా॥గం॥12-00లకు | గ్రామ పంచాయతి కార్నాటిపల్లి, మం॥ దేవరకొండ, జి॥ నల్లగొండ. |
| | | Total | 2.06 | | | |

**వేలము నియమ నిబంధనలు**

1. వేలము వేయబడు భూములు బ్యాంకు వారికి తాకట్టు పెట్టబడినందున జప్తు చేయబడి వేలము వేయబడుచున్నది.
2. వేలములో పాల్గొను వ్యక్తి వేలమునకు ముందుగా రూ॥25,000/- (అక్షరాల రూపాయలు ఇరువది ఐదువేలు) డిపాజిట్ (ఇ.ఎం.డి) సేల్ ఆఫీసర్ వద్ద డిపాజిట్ చేసి వేలములో పాల్గొనవచ్చును.
3. వేలము సరైన ధర వచ్చినట్లు భావించిన వేలము అత్యధిక పాటదారుని పేరున వేలము ఖరారు చేయబడును.
4. అత్యధిక పాటదారు వేలము విలువ 15% వేలము ముగిసిన వెంటనే చెల్లించవలయును. మిగతా 85% మరియు స్టాంపు డ్యూటీ ఫౌండేజి చార్జీలను కూడా వేలము తేది నుండి (15) దినములలోగా పూర్తిగా చెల్లించవలయును. లేనిచో చెల్లించిన సొమ్ము తిరిగి ఇవ్వబడదు. జప్తు చేసుకోబడును.
5. ఎట్టి పరిస్థితిలో కూడా (15) దినములకు మించి సమయం ఇవ్వబడదు.
6. వేలములో ఒక వ్యక్తికి మించి పాల్గొనదలచినచో అట్టి వ్యక్తులు ఉమ్మడిగా వేలములో పాల్గొనుచున్నట్లు అందరి తరపునొక వ్యక్తికి అధికారమిస్తూ అఫిడవిట్ ఇవ్వవలయును. అట్టి అఫిడవిట్ రూ॥50/-ల స్టాంపు పేపరుపై ఇవ్వాలి.
7. వేలములో పాల్గొను వ్యక్తులు వేలము నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నట్లు వేలమునకు ముందు నిర్ణీత ఫారంలో అంగీకారం ఇవ్వవలయును.
8. వేలములో పాల్గొను వ్యక్తులు ప్రకటించబడిన భూములను స్వయముగా సందర్శించి, తృప్తిపడి అన్ని విషయములు తెలుసుకొని వేలములో పాల్గొనునట్లుగా భావించబడును.
9. సదరు భూములకు రహదారుల విషయములో ఏ విధమైన హామీలు బ్యాంకు తరుపున ఉండవు. స్థానికంగా ఉన్న వనరులే అంతిమం.
10. కొనుగోలుదారుడు పూర్తి డబ్బు చెల్లించి భూమి మార్చిడి చేసుకొను వరకు అట్టి భూమిపై ఏ విధమైన హక్కు ఉండదు.
11. వేలము చేయబడు భూమి విషయములో ఏ విధమైన అభ్యంతరములు వచ్చినను అవి పరిష్కరించు ఉత్తర్వులు జారీ చేసిన పిదప వేలము ఖరారు చేయబడును.
12. వేలము చేయబడు భూములు ఏక మొత్తముగా గాని విడివిడిగా గాని విక్రయించుటకు సేల్ ఆఫీసర్‌కు పూర్తిఅధికారం కలదు. ఎట్టి కారణములు చూపకుండగా వేలము వాయిదా వేయుటకు గాని రద్దు చేయుటకు గాని అధికారం కలదు. (DR/OSD, N.D.C.C. Bank Ltd. Nalgonda ఉత్తర్వుల ప్రకారం).
13. ఇతర వివరములకుసేల్ ఆఫీసర్ గారిని గాని, డిప్యూటీ రిజిస్ట్రార్/ఎ.ఎస్.డి. గారిని గాని సంప్రదించవచ్చును.

సేల్ ఆఫీసర్
యస్.డి.సి.సి. బ్యాంకు లి. నల్లగొండ
బ్రాంచి: దేవరకొండ

స్థలం:దేవరకొండ
తేది: 26-08-2024

Manager Phone No. 9912344235


# వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

● జిల్లా వ్యాప్తంగా ఉట్టి కొట్టే వేడుకలు ● ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కట్టంగూర్ : లక్ష్మీనారాయణ ఆలయ ఆవరణలో ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న యువకులు

రామగిరి : నల్లగొండలోని శ్రీకృష్ణ ఆలయం ఆవరణలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు, స్థానిక ప్రజలు

రామగిరి, ఆగస్టు 26: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జిల్లా వ్యాప్తంగా సోమవారం వైభవంగా సాగాయి. సంప్రదాయ బద్ధంగా పలు దేవాలయాలు, గ్రామాల కూడళ్లలో ఉట్లు కొట్టి భక్తి భావం చాటారు. మరో వైపు పలు ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు కృష్ణుడు, గోపికల వేశాధారణల్లో హాజరై సందడి చేశారు. నల్లగొండలోని గాంధీనగర్ యాదవ సంఘం వద్ద నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఫిష్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్‌తోపాటు పలువురు యాదవ సంఘం, యాదవ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. తులసీనగర్‌లోని దేవాలయంలో, పాత బస్తీలో ఉట్లు కొట్టారు.

**కృష్ణుడు, రుక్మిణీదేవిల కల్యాణం**

నల్లగొండలోని ఆర్టీసీ కాలనీలోని శ్రీకృష్ణ మందిరంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఉదయం ఆలయంలోని శ్రీకృష్ణభగవాన్ మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం అర్చన, పుష్పాలంకరణ పూజలు చేశారు. అనంతరం కృష్ణుడు, రుక్మిణీ దేవిల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. రాత్రి ఊట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు

చిట్యాల : స్థానిక కనకదుర్గ సెంటర్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి ప్రారంభించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్లు కొట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తేరటుపల్లి హన్మంతు, లింగస్వామి, సైదులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ఎదుట ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ శర్మ, మీలా వేణు, కోమటి భాస్కర్, ముక్కాముల శేఖర్, సత్తయ్య పాల్గొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలో శ్రీకృష్ణ జయంతిని ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

గుడిపల్లి మండల కేంద్రంలోని భక్తాంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఉట్లుకొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్లు కొట్టారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు బొడ్డుపల్లి రామకృష్ణాచార్యులు, పంచాయతీ కార్యదర్శి వడ్త్యా నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీలం శేఖర్‌రెడ్డి, స్థానికులు బోయ సుధాకర్‌రెడ్డి, వడ్లపల్లి చంద్రారెడ్డి, ఇటికాల జగన్‌మోహన్‌రెడ్డి, యాదవకులపెద్దలు వెంకటయ్య, రామలింగం పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, పక్కన ఎమ్మెల్యే బీఎల్‌ఆర్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మిర్యాలగూడ, ఆగస్టు 26: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని రెడ్డికాలనీలోని యాదవ సంఘం భవనంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, దూదిమెట్ల బలరాజులతో కలిసి ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, యాదవ సంఘం పట్టణాధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు గుడిపాటి కోటయ్య, సర్నాల వెంకన్న, పిన్నబోయిన శ్రీనివాస్, గంగుల భిక్షం, అశోక్, మహేశ్, సాయి, మల్లేశ్, లక్ష్మణ్, వెంకన్న, రాజారమేశ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

రామగిరి : నల్లగొండలోని న్యూస్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు, వ్యవహర్త గంట్ల అనంతరెడ్డి

గుడిపల్లిలో ఉట్లు కొడుతున్న యువకులు

చిట్యాలలో ఉట్లు కొడుతున్న యువకులు

తిరుమలగిరి(సాగర్) : ఎల్లాపురంతండా అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

## మిషన్ పరివర్తన్‌పై అవగాహన

నర్సింగ్‌భట్లలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదబాబు

నల్లగొండ రూరల్, ఆగస్టు 26: మాదకద్రవ్యాలను రవాణా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదబాబు హెచ్చరించారు. మిషన్ పరివర్తన్‌లో భాగంగా సోమవారం మండలంలోని నర్సింగ్‌భట్ల గ్రామంలో మాదకద్రవ్యాల నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడి జీవితాలు నాశం చేసుకోవద్దని, బాగా చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాచకాల్వ హెడ్‌వర్క్‌కు షెట్టర్ల ఏర్పాటు

తుర్కపల్లి వద్ద షెట్టర్లు అమరుస్తున్న నీటిపారుదలశాఖ అధికారులు, రైతులు

శాలిగౌరారం, ఆగస్టు 24 : శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే ప్రధాన రాచకాల్వకు తుర్కపల్లి వద్ద ఉన్న హెడ్ వర్క్ షెట్టర్లు పూర్తిగా శిథిలావస్థకు చేరి నీరంతా వృథాగా పోతున్నది. రైతులు ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఇటీవల రాచకాల్వతో పాటు తుర్కపల్లి, పల్లివాడ హెడ్‌వర్క్‌ను పరిశీలించారు. తుర్కపల్లి వద్ద షెట్టర్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిదులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ మేరకు వృథాగా పోతున్న నీటిని తక్షణమే అరికట్టి రైతులకు మేలు చేసేందుకు రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి ముందుకు వచ్చారు. తానే స్వయంగా డబ్బులు వెచ్చించి అధికారులతో కలిసి షెట్టర్ల బిగింపు పనులు సోమవారం పూర్తి చేశారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ రాములు, పడాల రమేశ్, గూని వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు కృషి చేయాలి : ఎస్ఐ

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీను

కట్టంగూర్, ఆగస్టు 26: గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఐ ఎన్.శ్రీను అన్నారు. సోమవారం రాత్రి కట్టంగూర్‌లో డ్రగ్స్ నివారణపై ఆటో కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సేవించడం వల్ల యువత పెడదోవ పట్టి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు వ్యవహరిస్తున్న తీరును గమనించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహన

అడవిదేవులపల్లి, ఆగస్టు 26: మండల కేంద్రంలో పోలీసు కళా జాతా ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ మంత్రతంత్రాలను నమ్మి డబ్బు, సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. యువత గంజాయి, మాదకద్రవ్యాల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గాయపడ్డ మహిళ మృతి

చందంపేట, ఆగస్టు 26 : విద్యుదాఘాతంతో తీవ్రంగా గాయపడ్డ మండలంలోని పొగిళ్ల గ్రామానికి చెందిన జటావత్ లక్ష్మి(40) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చందంపేట మండలంలోని పొగిళ్ల గ్రామంలో ఈ నెల 20వ తేదీ రాత్రి నిర్వహించిన ఆంజనేయస్వామి ఉత్సవాల్లో విద్యుత్ ప్రభ వద్ద జరిగిన షార్ట్ సర్క్యూట్‌తో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వారిలో జటావత్ లక్ష్మి పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందింది. మరొకరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. విద్యుత్ ప్రమాదం జరిగి ఐదుగురికి గాయాలు కావడంతో పాటు ఒకరు మృతి చెందినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు నేటి వరకు గ్రామాన్ని సందర్శించకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నకిరేకల్ గురుకులంలో 28న స్పాట్ కౌన్సెలింగ్

నకిరేకల్, ఆగస్టు 26 : స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఈ విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ, వీఏఎ-పీఎస్‌టీటీలో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 28న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జె.శోభారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అర్హులని, ఆసక్తిగల వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

## నేడు శాలిగౌరారంలో కంటి వైద్యశిబిరం

శాలిగౌరారం, ఆగస్టు 26 : లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట లయన్స్ కంటి దవాఖాన వారు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి మందులు, అద్దాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు జిల్లా కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, ఆగస్టు 26 : విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు చేపడుతున్నందున మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని రాక్‌హిల్స్ కాలనీ, సూర్యనగర్ కాలనీ, సాయిశ్రీ కాలనీ, ఎస్ఎల్ఎన్ కాలనీ, మోహన్‌రెడ్డి కాలనీ, శ్రీనగర్ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

## ట్రాక్టర్‌ను ఆటో ఢీకొని డ్రైవర్ మృతి

గుర్రంపోడు,ఆగస్టు 26: మండలంలోని పాల్వాయి గ్రామ శివారులో రాచకాల్వ సమీపంలో ఆగిఉన్న ట్రాక్టర్‌ను సోమవారం ఆటో వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఎస్ఐ వేమిరెడ్డి నారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కొండమల్లేపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన భూతరాజు సురేశ్(30) ఆటోలో ఉప్పు బస్తాలను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. చిన్నఅడిశర్లపల్లి నుంచి పాల్వాయి వైపు ఆటోలో వస్తుండగా రాచకాల్వ సమీపంలో ఆగిఉన్న ట్రాక్టర్‌ను వెనుకనుంచి ఢీ కొట్టాడు. దాంతో తీవ్రంగా గాయపడ్డ సురేశ్ తన అన్న సైదయ్యకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. ఆయన వెంటనే అక్కడికి చేరుకొని సురేశ్‌ను దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి అన్న సైదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి రూ.350 కోట్లు

● ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్

నల్లగొండ, ఆగస్టు 26 : రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పథకాల కింద షెడ్యూల్డ్ తెగలకు ప్రయోజనం చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.350కోట్లు కేటాయించినట్లు షెడ్యూల్డ్ ట్రైబల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రానికి సోమవారం ఆయన రాగా లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత అంబేద్కర్ భవన్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సక్రునాయక్ ఆధ్వర్యంలో బెల్లయ్యనాయక్‌ను సన్మానించారు. అనంతరం అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించడానికి ఉమ్మడి జిల్లాల పర్యటన చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 30న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి గిరిజన నేతలతో చర్చించి 31న గిరిజన ప్రజాప్రతినిధులతో సమీక్షించి సెప్టెంబర్ 4న కొత్త బడ్జెట్‌లో కేటాయించిన రూ.350కోట్లు ఏ విధంగా ఖర్చు చేయాలో నిర్ణయం తీసు